విశాలాంధ్ర

శుక్రవారం 22 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మేము వస్తున్నాం..జాగ్రత్త

- దొంగ పోలీస్ ఆటలా ఇసుకాసురుల వ్యవహారం
- అధికారం యంత్రాంగం వచ్చే గంట ముందే జంప్
- బాపట్లలో రేయింబవళ్లు అక్రమ ఇసుక తవ్వకాలు, తోలకాలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : బాపట్లలో అక్రమ ఇసుక తవ్వకాలు తోలకాల వ్యవహారం చిన్నపిల్లలు ఆడుకునే దొంగ పోలీస్ ఆటల ఉందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాపట్ల నియోజకవర్గంలో అడ్డగోలుగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ప్రొక్లెయిన్‌లతో తవ్వి లారీల్లో ఇసుకను తరలిస్తున్నారు. ప్రతిరోజు ఇదే తంతు జరుగుతున్న జిల్లా కేంద్రంలో ఉన్న అధికారం యంత్రాంగం కళ్ల ముందు కనిపిస్తున్నా.. కనీసం అడ్డుకున్న దాఖలాలు లేవు. కానీ బుధవారం బాపట్ల మండలం వెదుళ్లపల్లి బధిరుల పాఠశాల వెనుక జిల్లా గనుల భూగర్భ శాఖ జిల్లా అధికారి రాజేష్, ఆర్డీవో గ్లోరియా, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలనకు వెళ్లారు. ఆ ప్రదేశాల్లో యంత్రాంగం వెళ్లిన సమయంలో ఎటువంటి యంత్రాలు, వ్యక్తులు లేరని ప్రకటన విడుదల చేయటం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. జాతీయ రహదారికి కూతవేటు దూరంలో అన్ని జిల్లా కార్యాలయాలు పట్టుమని పదినిమిషాల్లో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నా ప్రదేశానికి వెళ్లి పట్టుకునే అవకాశం ఉన్నా ఏ అధికారి ఇనాళ్లు అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవటం ఇప్పుడు హడావుడిగా వెళ్లి ఎటువంటి యంత్రాలు లేవని ప్రకటన ఇవ్వటం విడ్డూరంగా ఉందని ప్రజలు ముక్కున వేలి వేసుకుంటున్నారు. ప్రోకెయిన్‌ను అక్కడ నుంచి తరలించాంటే లారీలో ఎక్కించే పంపిచాల్సి ఉంటుందని ఈ ప్రక్రియ సుమారు అరగంట నుంచి గంట పాటు సమయం పడుతుంది. కానీ యంత్రాంగం వెళ్లిన సమయంలో ఎవరూ కుడా అక్కడ కనిపించ లేదు. తవ్వకాల ప్రదేశం అంతా నిర్మానుషంగా ఎవరూ లేకుండా చూసి వెళ్లటం అక్కడ ఏమీ లేవని అధికారం యంత్రాంగం చెప్పటం దొంగ పోలీస్ ఆటలా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్కడ తవ్విన ప్రదేశాలను పరిశీలించామని విచారణ జరిపి తవ్వకాలు జరిపిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పరిశీలనకు వెళ్లిన అధికార యంత్రాంగం వెల్లడించారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పవన్ కళ్యాణ్, రామాంజనేయులు

- జిల్లా మహిళా కన్వీనర్‌గా సబిహా
- పలు తీర్మానాలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-ఒంగోలు : ఏఐఎస్ఎఫ్ జిల్లా 20 మహాసభలు జిల్లాలోని పొదిలి పట్టణంలో ఘనంగా ముగిశాయి. ఈ మహాసభలకు ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుళాయి స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాసభలలో 41 మంది సభ్యులతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.

నూతన జిల్లా కమిటీ : ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సిహెచ్ పవన్ కళ్యాణ్, సన్నిబోయిన రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా స్టాలిన్, ప్రజ్వల్, శ్రావణి, సుభానా భి,సహాయ కార్యదర్శిగా సురేంద్ర, సురేష్, బెంజిమెన్, సబిహా, కోశాధికారిగా బి.రామాంజనేయులు, మహిళా కన్వీనర్‌గా సబిహా ఎన్నికయ్యారు.

మహాసభల తీర్మానాలు ఇవే : ఏఐఎస్ఎఫ్ జిల్లా 20వ మహాసభలలో ప్రతినిధులు పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో మిగతా 2 లో ...

పవన్‌కళ్యాణ్

రామాంజనేయులు

సబిహా

అసెంబ్లీలో గళం విప్పిన 'దామచర్ల'

పోతురాజు కాల్వ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అసెంబ్లీలో తన గళాన్ని విప్పారు. ఒంగోలు నగర పరిధిలోని పోతురాజు కాల్వ ఆధునీకరణకు వెంటనే నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కోరారు. పోతురాజు కాలువ ఆధునీకరణకు 2014-19 సమయంలో రూ.89 కోట్లు నిధులు కేటాయించారన్నారు. కొంతమేర పని జరిగిందన్నారు. అయితే ఆతర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో నీతి ఆయోగ్‌లో పెట్టి నిధులు రూ.62 కోట్లకు తగ్గించారన్నారు. ముగ్గురు కాంట్రాక్టర్లు మారినప్పటికీ పనులు జరగలేదన్నారు. చివరకు నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ చేయని కారణంగా ఒంగోలు నగరంలో చిన్నపాటి వర్షానికే ఒంగోలు నగరంలో రోడ్లపై నీరు నిలుస్తుందని, శివారు కాలనీలలో ఇళ్లలోకి నీరు పోయి ప్రజల జీవనానికి ఎంతో ఇబ్బందిగా మారుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే పోతురాజు కాల్వ ఆధునీకరణకు రీటెండరింగ్ పిలవాలని కోరారు.

2లో

మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

పేదోడికి అందని గూడు

- వాడరేవు సింధు కాలనీలో నిరుపయోగంగా ఉన్న గృహాలు
- బుర్లవారిపాలెం పంచాయతీలో ఖాళీగా జగనన్న గృహాలు



నిరూపయోగంగా ఉన్న వాడరేవు సింధు కాలని

విశాలాంధ్ర - చీరాల : పేదోళ్లం..మాకు గూడు ఇవ్వండి అంటూ చీరాల నియోజకవర్గంలోని పేదలు కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం నివేశన స్థలాలకు అర్జీలు ఇచ్చిన స్థలం కేటాయించలేదని నూతన కూటమి ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఇళ్లు లేని పేదలకు నివేశన స్థలాలు మంజూరు చెయ్యాలని నియోజకవర్గంలోని పేదలు కోరుతున్నారు.

సొంతింటి కల నెరవేరేనా

నియోజకవర్గంలో బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారు. వీరంతా వ్యవసాయ కూలీలుగా, రోజువారీ కూలీలుగా పని చేసుకొంటూ జీవితం గడుపుతున్నారు. ప్రస్తుతం సిమెంట్, ఇసుక ఇనుము రేట్ల పెరుగుదలతో పేదలు తమ జీవనం సాగించడమే ప్రశ్నార్థకంగా ఉంటే ప్రభుత్వం చేయూత ఇవ్వకపోతే సొంతింటి కల కలగానే మిగిలిపోయే అవకాశం ఉంది.

భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో రోడ్ల పైకి పేదలు

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు చీరాల మండలంలోని ఇళ్ళు లేని పేదలు ఒక్కసారిగా బయటకు వచ్చారు. ఎన్నో ఏళ్లుగా అధికారులకు దరఖాస్తులు అందజేస్తున్నమని నేటికీ ఏ ఒక్క అధికారి తమకు నివేశన స్థలం కేటాయించలేదని పలువురు పేదలు బహిరంగంగా చెబుతున్నారు. ఈపురుపాలేం పంచాయతీలో అరవైకి పైగా ఇంటి స్థలం కోసం అర్జీలు రాగా వాడరేవు పంచాయతీలో 100కి పైగా, సాల్మన్ సెంటర్ పంచాయతీలో 25, దేవంగ పూరీ 60, వేటపాలెం నాయినిపల్లి 60కి నివేశన స్థలాల కోసం అర్జీలు దాఖలు చేశారు.

నిరుపయోగంగా గత పాలకులు ఇచ్చిన నివేశన స్థలాలు

పదిహేనేళ్ళ క్రితం వాడరేవు పంచాయతీలోని సింధు కాలనిలో పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేసిన నిరుపయోగంగా ఉన్నాయి. గృహాల నిర్మాణం కోసం స్థలం కేటాయించిన ప్రదేశంలో చెట్లు పెరిగి పాములకు, అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగపడుతున్నాయి తప్ప ఏ పేదవాడికి ఉపయోగపడలేదు.

ఇళ్లు లేని పేదలు అద్దె ఇళ్లలో..

నియోజకవర్గంలోని ఇళ్ళు లేని పేదలు అద్దె ఇళ్లలో కాలం వెళ్లదీస్తున్నారు. చేసేది కూలి పని నెలకి మూడు నుంచి నాలుగు వేల రూపాయల వరకు అద్దెలు చెల్లించి కుటుంబం గడచే సరికి అంత అయిపోతుందని ప్రభుత్వం రాజకీయ కోణాలలో ఇళ్ళు మంజూరు చేయకుండా అర్హులైన పేదలకు నివేశన స్థలాలు మంజూరు చెయ్యాలని ఇళ్ళు లేని పేదలు కోరుతున్నారు.

ఇళ్లు ఉన్న వారికే ఇళ్లు

గతంలో ఇళ్ళు ఉన్నవారికే ఇళ్ళు మంజూరు చేసారని, వారు ఇళ్ళు కట్టి అద్దెలకు ఇచ్చు కుంటున్నారని మిగతా 2 లో ...

ముస్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ స్థలాలను ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. పట్టణంలోని మూడవ వార్డు శంఖవరంలో ఆక్రమణలపై స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ గురువారం పర్యటించారు. ఆక్రమణలకు గురైన మున్సిపల్ స్థలాలను ఆయన పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు శంఖవరంలో పర్యటించామని, ఆక్రమణల డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలగజేస్తుంది అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం నుండి ఈ ప్రాంతంలో ఆక్రమణల తొలగింపుకు కమిషనర్ డానియల్ జోసెఫ్ తో కలిసి చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి సువర్ణ కుమార్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ మున్సిపల్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై అవగాహన

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోలార్ విద్యుత్‌పై ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు గురువారం అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి ఘర్ సోలార్ ప్రాజెక్టులో భాగంగా రాయితీపై సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని తక్కువ ఖర్చులోనే అందించటమే కాక బ్యాంకు నుండి రుణాలు సైతం మంజూరు చేస్తుందన్నారు. ఒక కిలో వాట్‌కు రూ.30 చొప్పున 3 కిలో వాట్ల వరకు రాయితీ వస్తుందన్నారు. గ్రామాల్లో సోలార్ విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టిందని, విద్యార్థులు సైతం గ్రామాల్లో ప్రజలకు ఈ పథకాన్ని వివరించి ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చైతన్య పరచాలంటూ శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నాగూర్‌వలి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక శ్రీగౌతమీ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు రెవెన్యూ సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. ఆర్ఐ రామారావు మాట్లాడుతూ ప్రజా స్వామ్యానికి పునాది వంటి ఓటును ప్రతి ఒక్కరూ హక్కుగా వినియోగించుకుని దేశ, రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి దోహద పడా లన్నారు. డబ్బుకు, మద్యానికి విలువైన ఓటును అమ్ముకోకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఫారం 6, 7, 8 ద్వారా ఆన్‌లైన్ లేదా మొబైల్ యాప్ల ద్వారా నూతన ఓటు, సవరణలు తొలగింపులకు దరఖాస్తులు చేసు కోవా లంటూ వివరించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ మాచర్ల, కళాశాల అడ్మిన్ నాని, ప్రిన్సిపల్ రామయోగి, అధ్యాపకులున్నారు.

ఉద్యోగం టంగుటూరు..ఉండేది ఒంగోలు

- ల్యాబ్ లేకుండానే టెక్నీషియన్ నియామకం
- మత్స్యశాఖ జిల్లా కార్యాలయం ఆయన కనుసన్నల్లోనే

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మత్స్యశాఖ అభివృద్ధి కార్యాలయంపై విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన 'మూతపడ్డ మత్స్యశాఖ కార్యాలయం' పేరుతో వార్త కథనం గురువారం ప్రచురితమైంది. ఎట్టకేలకు టంగుటూరు మత్స్య శాఖ కార్యాలయం తలుపులు తెరుచుకున్నాయి. అయితే కార్యాలయంలో ఉండవలసిన మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి మాత్రం అక్కడ లేడు. కేంద్ర ప్రభుత్వం నియమించిన 'సాగర మిత్ర'లో పనిచేసే ఉద్యోగిని అక్కడ దర్శనమిచ్చింది. సముద్ర తీర ప్రాంతం వద్ద మత్స్యకారుల వేట, వేటకు ఉపయోగించే బోట్లు, వేటలో లభ్యమయ్యే మత్స్య సంపదను పర్యవేక్షించాల్సిన సాగర్ మిత్ర ఉద్యోగి కార్యాలయంలో విధులు కేటాయించడం పట్ల మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి తీరుపై చర్చనీయం అవడమే కాకుండా పలు అనుమానాలకు తావిస్తుంది.

ల్యాబ్ లేకుండానే టెక్నీషియన్ నియామకం

మత్స్యశాఖ కార్యాలయంలో ఉన్న సాగర్ మిత్ర ఉద్యోగిని ఇక్కడ మీ విధులు ఏమిటి అని ప్రశ్నించగా ల్యాబ్ టెక్నీషియన్ కోసం మండల మత్స్య శాఖ అభివృద్ధి అధికారి విధులు కేటాయించారని బదులిచ్చారు. అయితే టంగుటూరు మండల మత్స్య శాఖ అభివృద్ధి కార్యాలయంలో ల్యాబ్ లేకుండా ల్యాబ్ టెక్నీషియన్ విధులకు సిబ్బందిని నియమించడం కొసమెరుపు, అది కూడా సాగర్ మిత్ర సిబ్బందిని. విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన కథనానికి టంగుటూరు మండల మత్స్య శాఖ అభివృద్ధి అధికారి తన తప్పును తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని స్పష్టమవుతుంది.

జిల్లా మత్స్య శాఖ కార్యాలయం ఆయన కనుసన్నల్లోనే

మండల మత్స్య శాఖ అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వర్తించవలసిన టంగుటూరు మండల మత్స్య శాఖ అభివృద్ధి అధికారి మాత్రం జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో చక్రం తిప్పుతుంటాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. తనకున్న పలుకుబడితో రాజకీయ అండదండలతో జిల్లా మత్స్య శాఖ కార్యాలయం ఆయన కన్ను సన్నల్లోనే ఉంటుందని ఆ శాఖలో పనిచేసే సిబ్బంది సైతం ఆరోపిస్తున్నారు. ఆయన తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థులను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచి వారిని మంచి మార్గంలో నడిపేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్ఐ వై.నాగరాజు అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్, మద్యం, స్మోకింగ్ అలవాట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో యువతీ యువకులు తెలిసి తెలియని వయసులో డ్రగ్స్, మద్యం, స్మోకింగ్, గుట్కా అనే అలవాట్లకు బానిసలై ఉన్నత విద్యావంతులుగా కాలేకపోతున్నారన్నారు. జీవితంలో ఉన్నత స్థితికి చేరినప్పుడే సమాజ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే.పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదోడికి అందని గూడు

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్లస్థలాల కోసం సచివాయాల వద్ద అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన పేదలు, పక్కన మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ (ఫైల్)

అధికారులు, రాజకీయ కోణంలో కాకుండా ఇళ్ళు లేని అర్హులైన పేదలకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఇచ్చిన హామీ నెరవేర్చాలని ప్రజల వేడుకోలు

ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూరల్ ప్రాంతంలో కనీసం మూడు సెంట్లు,పట్టణం ప్రాంతంలో రెండు సెంట్లు నిజమైన ఇళ్ళు లేని అర్హులైన పేదలకు స్థలం కేటాయించి ప్రజలకు మేలు చెయ్యాలని నియోజక వర్గ ప్రజలు కోరుతున్నారు.

అర్హులకే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- బత్తుల శామ్యూల్, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

నియోజకవర్గంలోని పేదలకు నివేశన స్థలం మంజూరు చేయాలని ఇళ్ళు ఉన్నవారికే రాజకీయ కోణంలో స్థలాలు మంజూరు చేయడం వలన నిజమైన పేదలు అన్యాయానికి గురవుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ అన్నారు.

సింధుకాలనీలో అనర్హులు తొలగించి అర్హులకు ఇవ్వండి

- సీపీఐ నాయకులు సైకం రాజశేఖర్

వాడరేవు సింధు కాలనీలో సుమారుగా వంద నివేశన స్థలాలు పదిహేనేళ్ళ క్రితం మంజూరు చేశారని అవి ఇప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని ఒక్క ఇల్లు నిర్మాణం జరగలేదని అధికారులు తక్షణమే సింధుకాలనీపై విచారణ జరిపి ఇళ్ళు నిర్మాణం చేసుకోని లబ్ధిదారులను తొలగించి నిజమైన పేదలకు ఆ స్థలాలు కేటాయించాలని వాడరేవు సీపీఐ నాయకులు సైకం రాజశేఖర్ కోరారు.

ముప్పై ఏళ్లగా అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటున్నాం

- సూరాడ శాంతి, స్థానికురాలు

గత ముప్పై ఏళ్ళుగా వాడరేవు పంచాయతీలో నివాసం ఉంటున్నాము. ఎన్ని సార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఇంటి స్థలం అధికారులు కేటాయించలేదని వాడరేవు స్థానికురాలు సూరాడ శాంతి అన్నారు.అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నాం ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా పేదల జీవితాల్లో మార్పు రాలేదన్నారు.

అర్జీలు పరిశీలించి అర్హులకు స్థలాలు మంజూరు చేస్తాం

- తహశీల్దార్ గోపికృష్ణ

వాడరేవు పంచాయతీలోని సింధు కాలనీపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని,చీరాల మండలంలో నివేశన స్థలాల కోసం వచ్చిన అర్జీలను విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇంటి స్థలం మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని చీరాల మండల తహసీల్దారు గోపి కృష్ణ తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని 8 నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు 38 మండలాల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఏర్పాటు చేసిన ప్రకాశం యూనివర్సిటీ ఏర్పాటు చేసినప్పటికీ గత ఆరు సంవత్సరాలుగా నిధులు ఇవ్వని కారణంగా భవనాలు నిర్మించలేదు తక్షణం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి అన్ని డిపార్ట్మెంట్స్‌తో కూడిన పూర్తి యూనివర్సిటీ నిర్వాహణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో సొంత భవనాలు నిర్మించాలన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని. జిల్లాలో అక్రమంగా అదనపు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఇంటర్ డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీలపై ప్రభుత్వం నియంత్రణ విధించాలని విద్య వ్యాపారీకరణకు నిలువరించాలని, గతంలో ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేసిన మైనింగ్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయాలని, మార్కాపురం కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కాలేజీ వరి తగిన పూర్తి చేసి కాలేజీలు ఏర్పాటు చేయాలని, మార్కాపురం లో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని త్వర తగ్గిన పూర్తి చేసి కళాశాల ప్రారంభించాలని, దొనకొండ కనిగిరి నిధులను తక్షణం మౌలిక వసతులు కల్పించి పారిశ్రామికా హీడర్లను అభివృద్ధి చేయాలని, విద్యార్థులకు పాఠశాల కళాశాల సమయాలకు బస్సు సౌకర్యం కల్పించాలి అర్హులైన విద్యార్థులందరికీ బస్సు పాస్ అందజేయాలని, జిల్లాలోని సంక్షేమ హాస్టల్లో సిబ్బంది నియమించాలి. మెరుగైన సౌకర్యం కలిగించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలను పెంచాలని, డిగ్రీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ని విడుదల చేయాలనే తీర్మానాలను మహాసభలు ఏకగ్రీవంగా ఆమోదించాయి.

పట్టుదల గల ప్రజా నాయకుడు 'ఉగ్ర'

శ్యామల కాశిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రజల మనసులను తెలుసుకున్న పట్టుదలగల ప్రజానాయకుడు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని నియోజకవర్గ టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొంది కనిగిరి ప్రాంతం అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ప్రజల మనసులను తెలుసుకొని నిరుద్యోగ నిర్మూలనకు అభివృద్ధి అంటే ఇలా ఉండాలి నాయకుడంటే ఇలా నడుచుకోవాలి అనే దృక్పథంతో కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు ఎమ్మెల్యే అయిన వెంటనే వెలిగండ్లలోని గన్నవరం వంతెన, కనిగిరి నుండి పామూరు వెళ్లే బైపాస్ కనిగిరిలో గత కొన్ని సంవత్సరాలుగా ఆగటంతో నాలుగు నెలలు గడవకముందే అధికారులు, ప్రజలతో మాట్లాడి వారిని ఒప్పించి బైపాస్ పూర్తి చేసేందుకు కృషి చేస్తు కనిగిరి ప్రాంతంలో నిరుద్యోగాన్ని నిర్మూలన ధ్యేయంగా, ఎన్నికల హామీలో భాగంగా యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రిలయన్స్ బయో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేస్తూ గ్రామాలలో తారు రోడ్లు, సిమెంట్ రోడ్లను పట్టణాలలో సిసి రోడ్లను మురుగు కాలువలు పరిశు భ్రంగా ఉండేందుకు అనేక చర్యలు

తీసుకుంటూ ముందుకు నడుస్తున్నాడని అన్నారు. ఏ ఎమ్మెల్యే చేయనని అభివృద్ధి కార్యక్రమాలు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్నారని కనిగిరి ప్రాంత రుణాన్ని తీర్చుకునే లక్ష్యంగా ప్రభుత్వ హాస్పిటల్ ను ప్రైవేటు హాస్పటల్ కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తూ పేదవాడికి వైద్యం అందాలనే లక్ష్యంతో జిల్లాలో ఎక్కడ జరగనుంది అభివృద్ధి కార్యక్రమాలు కనిగిరిలో శరవేగంగా జరుగుతున్నాయని అందుకు ఎమ్మెల్యే కృషి చెప్పలేనిదని ఆయన అన్నారు.

డిసెంబర్ 1న టి.కృష్ణ వర్ధంతి

విశాలాంధ్ర-ఒంగోలు : సంచలన సినీ దర్శకులు ప్రజానాట్యమండలి నాయకుడు టి.కృష్ణ 38వ వర్ధంతి కార్యక్రమాలు డిసెంబర్ నెల 1వ తేదీ జరగనున్నాయి. అక్టోబర్ నెలలో జరగవలసిన టి.కృష్ణ 38వ వర్ధంతి కార్యక్రమాలు అనివార్య కారణాల వలన వాయిదా వేశారు. ఈ కార్యక్రమాలు డిసెంబర్ 1వ తేదీన ఒంగోలులోని సీపీఐ జిల్లా కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో జరుగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి పాటల పోటీ నిర్వహణ అనంతరం మీటింగ్ బహుమతి ప్రదానం కార్యక్రమం జరుగును. ఆసక్తి ఉన్నవారు గతంలో పేర్లు ఇచ్చిన వారు గమనించి 9490952736 నెంబర్‌కి ఫోన్ చేసి మీ వివరాలు తెలపాలని నిర్వాహకులు కోరారు.

నేటి బాలలే రేపటి పౌరులు

పీసీపల్లి ఎస్ఐ జి.కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని నేటి బాలలే రేపటి పౌరులని పిసిపల్లి ఎస్సై జి కోటయ్య అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని గుంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బాలబాలికలకు సైబర్ నేరాలపై అవగాహన నియంత్రణలో యువత పాత్ర ఈవిటీజింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిసిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంజుల అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల లింగన్నపాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జ్వర పీడితుల వద్ద రక్త నమూనాల సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ సకాలంలో సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే సీజన్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని తెలిపారు. చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా వంటి సీజన్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా వస్తాయని అశ్రద్ధ చేస్తే ప్రాణాపా సంభవించే అవకాశం ఉందని, ఈ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని సేవిం చాలన్నారు. సూపర్వైజర్ జక్కరయ్య ఎంఎల్ హెచ్‌పిలు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ల గ్రామంలో కూరగాయల వ్యాపారం చేస్తూ చాటుమాటుగా అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు గురువారం ఉదయం ఎస్ ఐ వై నాగరాజుకు సమాచారం అందింది. దీంతో సమాచారం అందుకున్న ఎస్ ఐ తన సిబ్బందితో వెళ్లి కూరగాయలు షాపుపై దాడి చేయగా 8 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వై.నాగరాజు తెలిపారు. నిర్వాహకుడు గోప తోటి లాజర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం అతని కోర్టులో హాజరు పరచడమైంది. ఈ దాడిలో సిబ్బంది ఏసుబాబు, ప్రేమనిధి, తదితరులు పాల్గొన్నారు.

'క్విస్' ఫార్మసీ ప్రాంగణ ఎంపికల్లో 43 మందికి ఉద్యోగాలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ ఫార్మసీ కళాశాలలో బెంగళూరుకి చెందిన ఏ.జీ.ఎస్.హెల్త్ కంపెనీ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు ఏర్పాటు చేశారు. ఈ ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులకు టెక్నికల్, హెచ్ ఆర్ రౌండ్లు నిర్వహించి 43 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఉద్యోగ అవకాశాలు పొందిన ఫార్మసీ విద్యార్థులకు కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్. ఎన్. సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్. ఎన్.శ్రీగాయత్రి,అకాడమిక్ డీన్ చల్లారాం స్వామి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. కిషోర్ బాబు, ఫార్మసీ కళాశాల అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియచేశారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ యూనిట్ కోర్డినేటర్ బీ. శశిధర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-పీసీపల్లి : కోడిపందేలు ఆడుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన గురువారం పీసీపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై జి.కోటయ్య తెలిపిన సమాచారం మేరకు పెద ఇర్లపాడు పంచాయతీ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి గ్రామ శివారులో పలువురు కోడి పందేలు ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వారి వద్ద నుంచి 03 పందెం కోళ్లు 07 ద్విచక్రవాహనాలు రూ. 4350 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ట్లయితే మాకు సమాచారం తెలియజేయాలని అలాంటివారి వివరాలను గోప్యంగా ఉంచటం జరుగుతుందని చట్ట వ్యతిరేక పనులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో రంగారెడ్డి పల్లె గ్రామానికి చెందిన జిల్లెల్ల శివ శంకర్ రెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి, చైతన్య లకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రైవేటు కార్యక్రమంలో సర్పంచ్

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక పొన్నలూరు గ్రామ ము నందు కె.అగ్రహారం గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ వివాహ వేడుకలో మండల టిడిపి నాయకులు సుధాకర్ కే అగ్రహారం గ్రామ సర్పంచి చిన్న మస్తాన్, డీలర్ రమణయ్య, ఎంపీటీసీ రామాంజనేయులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

మహాధర్నా జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-రెంటచింతల : ఈ నెల 26న జరిగే రైతు లు, కార్మికులు ర్యాలీ, సభను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ నీలాద్రి రాంబాబు పిలుపునిచ్చారు. రెంటచింతలలో మెయిన్ రోడ్డుపై కరపత్రాలు పంచుకుంటూ ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ నీలాద్రి రాంబాబు కామ్రేడ్ పాల కుర్తి సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ, కార్మిక రంగాలను కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు కట్టబెడుతున్న విధానా లకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని, వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరను కల్పించాలని, అప్పుల ఊబిలో ఉన్న రైతన్నను రుణభారం నుంచి తప్పించాలని వ్యవసాయానికి కావలసిన పెట్టుబడిని సమకూర్చాలని, మూసివేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను వెంటనే తెరిపించి కార్మికులకు ఉపాధిని కల్పించాలన్నారు.

యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-దావేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో ఓ యువతి (21) గురువారం ఆత్మ హత్య చేసుకుంది. అంజలి అనే యువతి శరీరంపై ఆయిల్ పోసుకొని నిప్పంటించుకుంది. దాంతో తీవ్ర గాయాలైన ఆమెను కుటుంబ సభ్యులు నరసరావుపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు.

దాసరి రాములమ్మకు ఘన నివాళి

విశాలాంధ్ర- పెదకూరపాడు : మండల పరిధిలోని ముసాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు దాసరి రాంబాబు మాతృమూర్తి దాసరి రాములమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్థిమళ్ళ రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మండల తెలుగు యువత నాయకులు, హుస్సేనగరం ఎత్తిపోతల పథకం చైర్మన్ నెల్లూరు మల్లికార్జున్, క్లస్టర్ ఇంచార్జి అజీముల్లా, యువ నాయకులు ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ నాదెండ్ల కల్పన నివాళులర్పించిన వారిలో ఉన్నారు. రాంబాబుకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

గంగాధర్‌కు వాయిద్య కళాకారుల సంఘం నాయకులు సన్మానం

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ మద్దిరాల గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు. వాయిద్య కళాకారుల సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో కష్టపడి పార్టీకి కృషి చేసిన వ్యక్తి గంగా ధర్‌కు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నియమించడం హర్షనీయమని పలువురు గంగాధర్‌ను కొనియాడారు.

ఉండవల్లి శ్రీదేవిని కలిసిన మంద కృష్ణమాదిగ

విశాలాంధ్ర-తాడేపల్లి : మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని గురువారం ఆమె కార్యాలయంలో మందకృష్ణ మాదిగ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలు ఏ పార్టీలో ఉన్నా వారిని అవమాన పరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చ రించారు. వైసీపీలో ఉండవల్లి శ్రీదేవిని అవమానించారని, గత ఐదేళ్లలో ఏ కార్పొరేషన్‌కి నిధులులేవన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ చేసింది నేనే చేయబోయేది నేనే అంటూ కంకణం కట్టుకున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను అతి తక్కువ సమయంలో రెండు నెలలలో విడుదల చేయాలన్నారు.

వృద్ధాప్య పింఛను అందజేసిన వెంకటేశ్వర్లు యాదవ్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రెడ్డివర్ల గ్రామంలో సీమోను (115సం) అనే వృద్ధుడు సరైన వసతి లేని పక్షంలో అనారోగ్యంతో జీవనం సాగిస్తున్నారు. అది గమనించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వృద్ధునికి బ్రతికి ఉన్నంతవరకు శాశ్వత పింఛను అమ్మ ఫౌండేషన్ తరపున అందిస్తామని స్థానికుల ఆధ్వర్యంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం నవంబర్ నెల పింఛను అమ్మ ఫౌండేషన్ సభ్యుడు షేక్ ఖాసిం వలి వృద్ధుడు ఉండే ప్రదేశానికి వెళ్లి అందజేశారు. ఖాసింవలి మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండుసంవత్సరాల కాలం నుంచి వృద్ధుడికి పింఛను అందజేస్తున్నట్లు తెలిపారు. అలానే వృద్ధుని పరిస్థితిని గమనించి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పించన్ అందజేయుటకు సహకరించిన అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బొర్రా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో నిస్సహాయ స్థితిలో ఎవరైనా ఉంటే అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ దృష్టికి తీసుకురావాలని అటువంటి వారికి అమ్మ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని తెలిపారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారి బి.ప్రసాద రావు గురువారం తనిఖీ నిర్వహించారు. లక్కవరం గ్రామంలోని రైతు మిత్ర ఏజెన్సీస్, తాళ్లూరు లోని శ్రీ క్రిష్ణ ఎంటర్ ప్రైజెస్ లను తనిఖీ నిర్వహించి శాంపిల్స్ ను ఆర్బీ సీ కేంద్రం అమరావతికి పంపనున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలు, సోషల్ మీడియాపై విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ దుర్వినియోగం, మహిళలు బాలికలపై నేరాలు మరియు రోడ్డు ప్రమాదాలు నివారణపై విద్యార్థులకు గురువారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమ్లా నాయక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బైకు నడిపేటప్పుడు హెల్మెంట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం యస్ఐ ఆర్ సుమన్ ,వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.రఘుపతి, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఈ నెల 26వ తేదీన రైతు సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధరలు లేనందున భారత రైతాంగానికి ఏటా సుమారు రూ.3 లక్షల కోట్ల మేర నష్టం వాటిల్లుతుందని పలు నివేదికలు పేర్కొన్న నేపధ్యంలో, డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ రైతు కమీషన్ సిఫార్సు చేసిన విధంగా సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి (సి2ప్లస్50) చట్టబద్ధ ఎమ్.ఎస్.పి. లను ప్రకటించాలన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.10వేలు పెన్షన్ సౌకర్యంను వర్తింప చేయాలన్నారు. కౌలు రైతుల చట్టంలో భూయజమాని సంతకం ఉండాలన్న నిబంధనను తొలగించాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. కరువు, వరదలు, చీడ పీడల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వ రంగ భీమా కంపెనీల ద్వారానే పథకం అమలు చేయాలి. ప్రీమియంను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలన్నారు. రాష్ట్ర రైతు సంఘం కిసాన్ మోర్చ నాయకులు చుండూరి రంగారావు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల నుండి పాలను ప్రభుత్వం సేకరించి గిట్టుబాటుదారులు కల్పించి వారికి జీవనోపాధి కల్పించాలి. ఒంగోలులో మూతపడ్డ పాలపొడి తయారీ యూనిట్ ను పునరుద్ధరించాలి. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె వి కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి జీవి గురునాథం, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపాచారి, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఎం సాంబశివరావు, పూర్ణకంటి తిరుమలయ్య, నక్కా తిరుపతయ్య, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, సిపిఎం నియోజకవర్గ నాయకులు రఫీ, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత అంతర కళాశాలల క్రీడా సమ్మేళనం బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగినవి. ఈ క్రీడా పోటీలలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల రెండో సంవత్సరం చదువుతున్న యమున లాంగ్ జంప్‌లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా క్విజ్ లో సత్యదీప్,మనోజ్ కుమార్‌లు మొదటి స్థానంలో నిలిచారు. గెలుపొందిన విజేతలకు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి.కరుణాకర్ బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి,కళాశాల డీన్ డాక్టర్ పి.రఘుపతి, పీఔకల్ మాస్టర్స్ బండారు రవీంద్ర బాబు, మౌనిక,మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

గెలుచుకున్న నగదు పాఠశాల అభివృద్ధికి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న ఎం తేజస్విని బంగారు బాల్యం వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ లోగోలో జిల్లాస్థాయిలో తృతీయ స్థానం సాధించింది. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా అవార్డుతోపాటు నగదును అందుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థినికి అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఏ.సునీత, అధ్యాపకులు అభినందించారు. విద్యార్థిని తండ్రి విద్యార్థికి వచ్చిన నగదు బహుమానాన్ని పాఠశాల ఫర్నిచర్ ఏర్పాటుకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నమాలిని దేవి, పద్మజ, చంద్రకళ, ప్రియదర్శిని, ధన రేఖ, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన

విశాలాంధ్ర-సింగరాయకొండ : సామూహిక పౌష్టికాహార పెరటి తోటల వలన బోలెడు ప్రయోజనాలు అనే నినాదంతో కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు వారి సహకారంతో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి.నీహారిక సింగరాయకొండ మండలం కలికివాయ, బింగినపల్లి గ్రామ పరిధిలోని మహిళలకు రైతులకు సామూహిక పౌష్టికాహార పెరటి తోటల పెంపకం మీద ప్రథమ శ్రేణి ప్రదర్శన గురువారం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి రోజు సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన తాజా పండ్లు, కూరగాయలు తిని ఆసుపత్రులకు తరచుగా వెళ్ళకుండా ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని తెలియజేస్తూ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి అధిక పోషకాలు కలిగిన సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ పండ్ల మొక్కలను, కూరగాయలను ఎటువంటి రసాయన ఎరువులు పురుగు మందులు లేకుండా సేంద్రీయ పద్ధతిలో సాగు చేసుకునే మెళకువలు ఏ.పి.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది వెంకట రమణ ఎస్.డి.ఎ సుమతీ,ఐ.సి.ఆర్.పి. సుహాసిని, ఐ.సి.ఆర్.పి. వారి సాంకేతిక సహాయంతో తెలియజేయడం జరిగింది.

కంప్యూటరీకరణ పనులు పూర్తి చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : వ్యవసాయ సహాయక పరపతి సంఘంలో జరుగుతున్న కంప్యూటరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. మండలంలోని వ్యవసాయ సహాయక పరపతి సంఘ కేంద్రాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పూర్తికాని వివరాలను త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాస్ ఎంపిడిఓ రాజ్ కుమార్, వ్యవసాయ సహకార పరపతి సంఘం సిబ్బంది ఉన్నారు.

పశువుల బీడు భూమిని కాపాడండి

విశాలాంధ్ర-తర్లుపాడు : తరతరాల నుండి ప్రభుత్వం నోరు లేని మూగ జీవాల సంరక్షణ కొరకు కేటాయించిన పశువుల పోరంబోకు బీడు భూమిని కాపాడుకునేందుకు పశువుల యజమానులు, రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సంఘటన గురువారం జరిగింది. మండలంలోని మీర్జా పేట పంచాయితీలో గల కారుమాను పల్లె ఇలా కాలో గల సర్వే నెంబర్ 72లోని 121 ఎకరాల గ్రామ నిమిత్తం పశువుల పోరంబోకుగా కొనసాగుతున్న ఈ భూమిపై గ్రామంలోని కొంతమంది భూ బకాసురులు కుట్రలు పన్నీ ఒక పథకం ప్రకారం దాన్ని కాజేసేందుకు వ్యూహం పన్నారు. వారికుట్రలను పసిగట్టిన గ్రామస్తులు వెంటనే నాడు సంబంధిత మండల రెవెన్యూ తహసీల్దారుని సంప్రదించారు. వినతి పత్రం అందజేసిన వారిలో దొండపాడు వెంగలరెడ్డి, డివెంకటేశ్వర్ రెడ్డి, గాయం శ్రీనివాసరెడ్డి, వి.మూర్తియ్య, వెంకట రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధనతోనే ఐక్యమత్యం

మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : కార్తీక వన సమారాధన ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యం పెంపొందుతుందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే.సాంబశివరావు అన్నారు. గురువారం ఓల్డ్ టౌన్‌లోని రామర్ జమిందార్ కోట యందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజారోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు,మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది కలయకతో కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్తీకమాసంలో వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం చిన్న పెద్ద అనే ఉద్యోగులు తేడా లేకుండా సామూహికంగా భోజనాలు చేయడం సంతోషకరమన్నారు. మున్సిపల్ శానిటరీ ఇనిస్పెక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిబ్బందికి కార్యాలయ ఉద్యోగులు సిబ్బందికి వన సమారాధనలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా గురువారం టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్ ఆర్థిక సహాయంతో వన సమారాధన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విశ్వనాథగుప్తా,కట్ట సుబ్బారావు, సీపీఐ నాయకులు నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ,ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రేపల్లె తాలూకా యూనిట్ అధ్యక్షులు కే.అంకమ్మరావు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు,చొక్కాకుల శివ శంకర్,వేణు,రాజేశ్వరి,దుర్గ,అరుణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్,శానిటరీ ఇనిస్పెక్టర్,వైస్ చైర్మన్‌లను మునిసిపల్ వర్కర్స్ ఏపీ ఎన్జీవో రేపల్లె తాలూకా యూనిట్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

పర్చూరులో దొంగలు హల్‌చల్

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులో దొంగలు బుధవారం రాత్రి హల్ చల్ చేశారు. స్వీటు, మొబైల్, ఆటోమొబైల్, నిత్యావసర సరుకులు షాపుల్లో చొరపడి నగదును దోచు కున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేసి దానికి సంబంధించిన డీవీఆర్‌లను తీసుకెళ్ళారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై మాల్యాద్రి షాపులను పరిశీలించి దొంగల సమాచారాన్ని సేకరించారు. క్లూస్‌టీం బృందం నాగరాజు, నాని దుకాణాలలోని వేలిముద్రలను సేకరించారు. ఎస్సై విచారణ చేపట్టారు. జరిగిన చోరీ సంఘటనతో వ్యాపారస్తులలో ఆందోళన మొదలైంది. పోలీసుల గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

వెంకటేశ్వరరావును పరామర్శించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఉప సర్పంచ్ చెనికల వెంకట స్వామి సోదరుడు చెనికల వెంకటేశ్వరరావు విజయవాడలోని రూపా ఆర్థోపెటిక్ కార్పొరేట్ హాస్పిటల్లో మోకాలు ఆపరేషన్ చేయించుకున్నారు. గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హాస్పిటల్ కి వెళ్లి చెనికల వెంకటేశ్వరరావు ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య చెనికల మాల కొండయ్య (పెద్దాయన) బొద్దు రవి పరామర్శించిన వారిలో ఉన్నారు.

అక్రమ ఇసుక తవ్వకాలు చేపడితే చర్యలు

- తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పెనుమూడి గ్రామంలో కృష్ణా నది ఒడ్డున ఇసుక అక్రమంగా తవ్వుతున్నారని వచ్చిన సమాచారం అందుకున్న రేపల్లె మండలం తహసీల్దార్ శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బందితో, రేపల్లె సర్కిల్ ఇనిస్పెక్టర్ మల్లికార్జునరావు పోలీస్ సిబ్బందితో గురువారం విచారణ చేపట్టారు.పెనుమూడి గ్రామంలో బోట్లతో ఇసుక తీసే వ్యక్తులను విచారణ చేయగా వారు కృష్ణా నదిలో చేపలు పడుతూ జీవనం సాగిస్తూ ఉన్నామని,తమ అవసరాలకు చుట్టుపక్కల గ్రామాల వారికి ఇసుకను కృష్ణా నదిలో బకెట్లతో తీసి ట్రాక్టర్ రూ.500 చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు.అంతేగాక మేము పక్క మండలాల వారికి విక్రయించటలేదని విచారణ సమయంలో తెలియజేసినట్లు తహసీల్దార్ తెలిపారు.ఇది మా జీవన ఉపాధిగా ఉందని ఇది లేకపోతే మేము జీవించటం కష్టమని ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. ఇసుక తీయటానికి పర్మిషన్ లేదని,అక్రమంగా ఇసుక నదిలోంచి తీసి అమ్మితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోటు యజమానులకు హెచ్చరికలు జారీ చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు,సీఐ మల్లికార్జున్‌రావులు చెప్పారు.

అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ నాగరాజు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటారు. 40 ప్లస్ విభాగంలో షాట్ పుట్‌లో స్వర్ణ,జావలిన్ త్రోలో రజత పతకాలు సాధించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నాగరాజును దుశ్శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు వెస్ట్ బెంగాల్‌లోని న్యూ కూచ్ బీహార్ స్టేడియంలో ఈ నెల 15 నుండి 17వ తేది వరకు జరిగాయి. ఈ పోటల్లో ఇండియా,బంగ్లాదేశ్, శ్రీలంక,నేపాల్, థాయిలాండ్ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ శాఖ నుండి 40 ప్లస్ విభాగంలో షాట్‌పుట్, జావలిన్ త్రో క్రీడలలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు. షాట్ పుట్‌లో స్వర్ణ పతకం, జావలిన్ త్రోలో రజత పతకం సాధించి జిల్లా పోలీస్ శాఖ సత్తా అంతర్జాతీయ స్థాయిలో చాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాగరాజు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటి 40 ప్లస్ విభాగంలో షాట్ పుట్, జావలిన్ త్రోలలో స్వర్ణ, రజత పతకాలు సాధించి జిల్లా పోలీస్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయడం అభినందనీయమన్నారు. నాగరాజుని ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింద న్నారు. డిసెంబర్ నెలలో జిల్లా పోలీస్ సిబ్బందికి స్పోర్ట్స్ మీట్ నిర్వహించబడుతుందన్నారు. స్పోర్ట్స్ మీట్‌లో నిర్వహించే వివిధ రకాల క్రీడా పోటీల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.బి ఇనిస్పెక్టర్ జి.నారాయణ పాల్గొన్నారు.

పెద్ద గుంతతో వాహనదారులకు ఇక్కట్లు...

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని పాత టౌన్ అంకమ్మ చెట్టు వద్ద దాదాపు రెండు సంవత్సరాల క్రితం రోడ్డు మధ్యలో పగిలిన తూము పెద్ద గుంతగా మారింది. ఇప్పటివరకు రోడ్డు మధ్యలో పెనుమూడి రోడ్డు వైపు ఇటు పేటేరు రోడ్డు వైపు చిన్న పెద్ద భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రతిరోజు వందల సంఖ్యలో వెళుతూ ఉంటాయి. అయితే అంకమ్మ చెట్టు దగ్గర వరకు సీసీరోడ్డు వేసి వదిలివేశారు. ఇక్కడ రోడ్డు పల్లంగా ఉండడంతో అప్పటి నుండి రోడ్డు మధ్యలో ఉన్న గుంత నేటి వరకు సంబంధిత ఆర్అండ్‌బి శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వలన ఏర్పడిన గుంత పూడ్చి పైపులైను వేసి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై ఆర్ అండ్ బి ఏఈ విద్యాసాగర్‌ను వివరణ అడగగా ఆ సమస్య పరిష్కారం కోసం టెండర్లు పిలిచామని, త్వరలోనే సమస్యను పరిష్కరించి వాహనదారుల సౌకర్యార్థం పనులు పూర్తి చేస్తామని ఏఈ తెలిపారు.

తుపాను హెచ్చరికతో అన్నదాతల్లో ఆందోళన

విశాలాంధ్ర - రేపల్లె : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సైక్లోన్ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కృష్ణ పశ్చిమ డెల్టా సాగర్ ఆయకట్టు రైతులు వణికి పోతున్నారు. ఈనెల 23 నుండి కొన్ని రోజులు పాటు కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం ఇవ్వడంతో చేతికి అంది వచ్చిన పంట నీటి పాలయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయి. ఈసారి వరికి కంకి నల్లి ఆశించటంతో పాటు సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల కొన్ని చోట్ల వరి పురిట్లోనే పంట పూర్తిగా దెబ్బ తింది. చేతికొచ్చిన పంటలో తేమశాతం ఎక్కువగా ఉందని చెప్పి ప్రైవేటు వ్యాపారులు 75 కిలోలను కేవలం రూ. 1400లకు కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు ఆచితూచి కొనుగోలు చేయటంతో రైతులు నలిగి పోతున్నారు. ఆరబెట్టి విక్రయిస్తే 75 కిలోల బస్తాకు మద్దతు ధర 1740 దక్కుతుంది. ఇప్పటికే కొన్నిచోట్ల నేల వాలిన పంటపై వర్షం పడితే ధాన్యం మొలకలు వచ్చే అవకాశం ఉంది. రేపల్లె తీర ప్రాంతంలో తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో కోతకు వచ్చిన పంటను వెంటనే నూర్పిడికి కోతకు ఇంకా సమయం ఉన్నట్లయితే పొలంలో బాటలు చేసుకుని నీరు బయటకు వెళ్లేలా చూడాలని,బాటలు చేయడం వల్ల తుఫాను గాలికి పంట చిందరవందరగా పడుకోకుండా ఉంటుందని,వర్షపు నీరు పొలంలో నిలువ ఉండకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రేపల్లె సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్. విజయబాబు రైతులకు సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి అభినందన సభ

విశాలాంధ్ర - చీరాల : ఎన్ ఆర్పిఎం పురపాలక ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పవని భాను చంద్ర మూర్తి అభినందన సభ నిర్వహించారు. 2024 రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా తీసుకొన్న పవని భానుచంద్రమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆలూరి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు ఏ.యూ.ఎల్.పార్వతి,జీ రమేష్,వెంకటేశ్వర రెడ్డి,జగన్నాధాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో ప్రస్తుతం చీరాల నియోజకవర్గం మూడవ స్థానంలో ఉందని ప్రథమ స్థానంలో నిలిచేలా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు.స్థానిక భాజపా కార్యాలయంలో సంఘటన పర్వ్ కార్యశాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం ప్రగతి పథంలో పయనిస్తున్నదన్నారు. అనంతరం చీరాలలో 50 సభ్యత్వాలు పూర్తి చేసిన వారు క్రియాశీల సభ్యులుగా నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శంకరశెట్టి నాగేశ్వరరావు,అరవపల్లి కుమార్, తడవర్తి చంద్రశేఖర్,గౌరాబత్తుని జయశంకర్,పింజల భరణీరావు,కె.ఎస్ వెంకటేశ్వరరావు,బలరాం సింగ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రకృతి వ్యవసాయ ద్వారా కూడా అధిక దిగుబడును సాధించవచ్చు అని రేపల్లె ఇన్‌ఛార్జి ఏడిఏ విజయ్ బాబు అన్నారు.గురువారం కావూరులో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో వ్యవసాయ సంబంధమైన విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలు పురుగు మందుల వాడకం ద్వారా రైతులకు పంటకు విపరీతమైన పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు.ప్రకృతి సంబంధమైన వేప పిండి,వేప నూనె,కషాయాల వాడకం ద్వారా రైతులకు ఖర్చు తగ్గుతుందన్నారు. ప్రకృతి సంబంధమైన వ్యవసాయం చేసినట్లయితే భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్,వ్యవసాయ విస్తరణ అధికారులు దాసరి మాధవి, తిరుపతమ్మ,ప్రియాంక,గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : టీడీపీ పార్టీని నమ్ముకొని గత 20 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తనను కాదని నిన్న మొన్న పార్టీలో చేరిన వారి పట్ల మక్కువ చూపుతూ తమను అశ్రద్ధ చేస్తున్నారని యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ నగర్కు చెందిన బొందలపాటి నాగేంద్ర అనే యువకుడు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్బాబుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ వినుకొండ రోడ్డు కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి గురువారం తాడుతో ఉరి వేసుకున్నాడు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. అది గమనించిన చుట్టు ప్రక్కల పండ్ల వ్యాపారులు వెంటనే ఆ యువకుడిని తాడు తప్పించి కిందకు దించారు. మరో ఐదు నిముషాలు ఆలస్యమైతే తాడు మందంది కావడంతో నాగేంద్ర చనిపోయేవాడని చుట్టు ప్రక్కల వారు పేర్కొన్నారు. తీవ్ర మనస్థాపానికి చెందిన బొందలపాటి నాగేంద్ర మాట్లాడుతూ పార్టీ కోసం మేము అహర్నిశలు శ్రమిస్తుంటే మమ్మల్ని పట్టించుకోక పోగా ఎక్కడ నుండో వచ్చి ఇక్కడ పెత్తనం సాగిస్తున్నాడని ఎరిక్షన్‌బాబుపై ఆరోపణలు చేశాడు. నాగేంద్ర ఎన్టీఆర్ విగ్రహానికి ఉరి వేసుకున్న విషయం తెలియడంతో సంఘటనా స్థలానికి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చి చేరుకున్నారు. సర్ది చెప్పిన ఎస్సై చౌడయ్య ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని వాహనంలో పోలీస్ స్టేషన్కు తరలించారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-ఒంగోలు : గురువారం తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కలిసారు.

26న మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మార్కాపురం : సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26 న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక, గిరిజన,వృత్తి సామాజిక సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ చుండూరి రంగారావు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్యలు అధ్యక్షతన గురువారం సాయంత్రం పూల సుబ్బయ్య భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పన్నులు కట్టేది పేద ప్రజలు కాగా, ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు భారీగా బ్యాంకు రుణాలు దోచిపెడుతున్నాయని విమర్శించారు. నష్టాల్లో ఉన్న రైతులకు రుణమాఫీ చేయలేని పాలకవర్గాలు మరోవైపు బహుళ జాతి కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలను రుణమాఫీ చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. పాలక వర్గాలు తప్పుడు విధానాలను మార్చుకోవాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించేందుకే 26 న మహా ధర్నా చేపడుతున్నట్లు అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని రంగారావు పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శులు కే. వీరారెడ్డి, పమిడి వెంకట్రావు లు మాట్లాడుతూ ఢిల్లీలో ఏడాది పాటు నిర్వహించిన రైతు ఉద్యమంతో మోడీ ప్రభుత్వం దిగి వచ్చి, మూడు నల్లచట్టాలను ఉపసంహరించుకుందని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేయుటలో పాలక వర్గం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, జిల్లా రైతు కూలీ సంఘం ఉపాధ్యక్షులు కొండారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె ఎం రఫీ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె. ఖాసిం, నాయకులు సిహెచ్ వీరయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

8 కేజీల గర్భాశయ కణితి తొలగింపు

విశాలాంధ్ర-ఒంగోలు : గుంటూరు రోడ్డు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అతిపెద్ద గర్భాశయ కణితి తొలగించడం జరిగిందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ సీనియర్ ఎముకలు మరియు కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ పల వంశీకృష్ణ తెలియజేశారు. దర్శి ప్రాంతానికి చెందిన ఒక మహిళ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రముఖ సీనియర్ ప్రసూతి, గర్భకోశ మరియు స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ పల శాంత కుమారిని సంప్రదించారు. డాక్టర్ శాంత కుమారి 8 నెలల గర్భవతి సైజులో ఉన్న ఆ మహిళ పొట్టను పరీక్షించగా అతిపెద్ద అండాశయ కణితి ఉందని నిర్ధారించుకొని వెంటనే ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. డాక్టర్ పల శాంత కుమారి వైద్య బృందం ఆపరేషన్ చేసి ఆ కణితిని విజయవంతంగా తొలగించి చూడగా ఆ కణితి 7 కేజీల బరువు ఉంది. ఆపరేషన్ తరువాత ఆ మహిళ త్వరగా కోలుకుని ఆరోగ్యం కుదుటపడి సురక్షితంగా డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న బృందాన్ని డాక్టర్ పల వంశీ కృష్ణ, మహిళా బంధువులు అభినందించారు. అలాగే ప్రతి నెల మొదటి గురువారం అన్ని వైద్య విభాగాల నందు మల్టీ స్పెషాలిటీ వైద్యులచే ఉచితంగా వైద్య సేవలు అందించి గర్భిణీలకు స్కానింగ్, థైరాయిడ్, ఈసీజీ గుండె పరీక్ష, షుగర్ పరీక్షలు, హిమోగ్లోబిన్, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, ఎముకల పటుత్వ పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష, యూరిక్ ఆసిడ్ పరీక్షలు ఉచితంగా చేయబడునని తెలియజేసారు. శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు గైనకాలజీ మరియు ప్రసూతి విభాగం ,ఎముకలు మరియు కీళ్ల వైద్య విభాగం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పల్మనాలజీ, పీడియాట్రిక్స్, ఇఎన్‌టి, డెంటల్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్, ఫిజియోథెరపీ వైద్య విభాగాలలో అత్యంత అనుభవం కలిగిన వైద్య నిపుణులచే వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు.

చెట్ల పెంపకంతో కాలుష్య నివారణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపకంతో కాలుష్యం నివారణ సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయ ఆవరణలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీయేతర ప్రాంతాలలో చెట్ల పెంపకం గురించి వివరించారు. అడవి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. చెట్ల పెంపకం వలన కలిగే పర్యావరణ సమతుల్యత మరియు బొగ్గ పులుసు వాయువులను కిరణజన్య సంయోగ క్రియ ద్వారా పట్టి కాలుష్యాన్ని నియంత్రిస్తాయని తెలియజేశారు. వివిధ రకాల అటవీ చెట్ల గురించి వాటి సాగు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ అనూసాగర్, మాస్టర్ ట్రైనర్ ఆనంద్ కుమార్, గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు బాల వెంకయ్య, క్రాంతి రత్న, ఆనంద్ కుమార్, శోభారాణి, తిప్పే స్వామి, వీరాంజమ్మ, దయాసాగర్, అంజనేయులు, రాధామణి, గజ్జ ప్రదీప్, కృష్ణారెడ్డి, రాధామని, గిరిబాబు, అనిల్ కుమార్, త్యాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-రాచర్ల : స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏబీఎం రాచర్లలో బంగారు బాలోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయుని బి వసంత మేడం విద్యార్థులకు నాణ్యమైన స్టీల్ వాటర్ బాటిల్స్ గిఫ్టుగా ఇచ్చారు. వాటితో పాటు మిఠాయిలు కూడా పంపిణీ చేశారు బాటిల్స్ ను విద్యార్థుల తల్లితండ్రులు చూసి మాపిల్లలకు ఇంత మంచి స్టీల్ వాటర్ బాటిల్స్ ఇచ్చినందుకు టీచరకు ధన్యవాదాలు తెలిపారు రాచర్ల ఎంఈఓ 1 శివ కోటేశ్వరరావు ఎంఈఓ 2 గిరిధర్ శర్మ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది ఎంఈఓ లు మాట్లాడుతూ విద్యతోపాటు పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్టీల్ వాటర్ బాటిల్స్ ఇచ్చినందులకు అభినందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయిని ఎస్ ధనలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

25న చర్చా గోష్టి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాజ్యాంగ దినోత్సం సందర్భంగా ఈ నెల 25వ తేదీన రామన్న పేటలో ఉన్న జనచైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో 'రాజ్యాంగాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై చర్చా గోష్టి జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో జరగనుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వెలుగు సమాఖ్య ఎన్నిక అక్రమం

గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యుడు షేక్ మహ్మద్ ఇబ్రహీం

విశాలాంధ్ర-కంభం : కంభం మండల వెలుగు కార్యాలయంలో బుధవారం జరిగిన సమాఖ్య ఎన్నిక అక్రమమని, బైలా నిబంధనలకు విరుద్ధంగా ఎన్నిక జరిగిందనీ, ఎన్నికపై సమగ్ర విచారణ జరిపి ఎన్నికను రద్దు చేయాలని కంభం పట్టణం నకు చెందిన ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మరియు గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యుడు షేక్ మహ్మద్ ఇబ్రహీం గురువారం డిమాండ్ చేశారు. అక్రమంగా ఎన్నిక జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే కమిషన్, కోర్టుకు వెళతాం అని షేక్ మహమ్మద్ ఇబ్రహీం అన్నారు,కంభం మండలంలోని అన్ని గ్రా మాల సంఘంఎన్నికలు జరపకుండా, కంభం మండల ఎన్నికలు, వెలుగు అధికారులు, నవంబర్ 20వ తేదీ, బైలాకు భిన్నంగా నిర్వహించారనీ కంభంమండలంలో సిబ్బంది లంచాలకు అలవాటు పడి వాళ్ల ఇష్టారాజ్యంగా చేశారు. వాళ్ల లంచాలకు అధ్యక్షురాలైన షేక్ జరీనా అడ్డు తగులు తున్నదని, బైలా నిబంధన ప్రకారం ఎన్నికలు జరప కుండా, ఎన్నికలు జరిగినట్లు రికార్డు రాసినారు. ఈ విషయములో విచారణ జరిపించి, సంబంధిత సిబ్బందిపై, చర్యలు తీసుకోవాలని కోరు తున్నాము. కంభం మండల ఫాతిమా. ఎం ఎస్ సి సి వారిని కంభం ఎమ్మెస్ నుండి కొమరోలు మండలములోని రెడ్డిచర్ల క్లస్టర్ కు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ గా బదిలీ చేసారు. ప్రకాశం జిల్లా సమైక్య నవంబరు ఏడవ తేదీ బదిలీ చేసిన, కంభంమండల, ఏ పి ఎం ,ఏరియా కో ఆర్డినేటర్ ఆమెతో కుమ్మక్కయి, ఆమె వద్ద నుండి డబ్బులు తీసుకొని ఆమెను ఇంతవరకు రిలీవ్ చేయలేదు. కావునఆమెను రిలీవ్ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా, రాష్ట్ర సేర్పు సి ఇ ఓ వారికి, ప్రకాశం జిల్లా డి ఆర్ డి ఎ ప్రాజెక్టు డైరెక్ట్ వెలుగు వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే కందు లాపురం.4.వి ఓ ఏ షేక్ తహరాబి. ఆమె కుమార్తెను ఒకసంవత్సరము , అదే గ్రామ సంగం అధ్యక్షురాలిగా, కార్యదర్శిగా పెట్టారు. అలాగే అధ్యక్షురాలిగా ఉన్న షేక్. జరీనా సంతకము, ఫోర్జరీచేసి వి ఓ ఏ రెండు లక్షలు. డ్రా చేసింది. ఈ విషయమును ప్రకాశం జిల్లా పి డి వారికి రాత మూలకంగా తెలిపినప్పటికీ, ఆమె ఎలాంటి చర్యలు తీసుకోలేదు.వి ఓ ఏ షేక్ తహరాబి తొమ్మిది సంవత్సరాల నుండి, వెలుగు బైలా నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్నారు. సంబంధిత అధికా రులకు తెలిపిన చర్యలు తీసుకోలేదు. ఫోర్జరీ సంత కాలు చేసి, ఏ పి జి పి కంభంబ్యాంకులో తీసుకున్న విఓఏ షేక్ తహరాబిపై సివిల్, క్రిమినల్ చర్యలుకోవలసిందిగా షేక్ మహ్మద్ ఇబ్రహీం డిమాండ్ చేస్తున్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో 'యారవ'

విశాలాంధ్ర-పామూరు : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని మండల టీడీపీ నాయకులు యారవ శ్రీనివాసులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. పిడుగు శ్రీని వాసులు, గుత్తి మహేష్, పాలపర్తి రమణయ్య, పోలు బాల గురువారెడ్డీ, వేముల సురేష్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : వెలిగండ్ల ప్రాజెక్టు పెద్ద గోగులపల్లి ఎస్సీ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ శ్రీమతి పి సరోజినీ తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను కేంద్రానికి వస్తున్న పౌష్టికాహారంను పరిశీలించారు. అలాగే కేంద్రంలో లబ్ధిదారులైన గర్భవతుల,బాలింతలను పిల్లల తల్లులను పిలిపించి వారికి అందిస్తున్న పౌష్టికాహార వివరాలను పంపిణీ గురించి విచారించారు. ప్రీస్కూల్ పిల్లలకు చక్కటి విద్య బోధ అందించాలని కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పౌష్టికాహారం ఎక్కడ జాప్యం లేకుండా పంపిణీ చేయాలని లేనియెడల చర్యలు చేపడతామని హెచ్చరించా రు. ఈ తనిఖీలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం సామ్యూల్ గెర్షోం పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపును ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మంగమూరు గ్రామ సచివాలయం నందు జరుగుతున్న ప్రత్యేక ఆధార్ క్యాంప్ ను ఎంపీడీవో డి సురేష్ బాబు గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హౌస్ టు హౌస్ క్యాప్సిలింగ్ ఎన్పీసీఐ లింకు అప్ డేటింగ్ తదితర వాటిపై సచివాలయం సిబ్బందితో సమీక్షించి పెండింగ్ లేకుండా పనులను వేగవంతం చేయా లని ఆదేశించారు. ప్రత్యేక ఆధార్ క్యాంపులో వివిధ మార్పులు చేర్పులుకు సంబంధించి 42 రిజిస్ట్రేషన్లు చేపట్టారు. ఈ ఓ ఆర్ డి ఎం రమణమ్మ పంచాయతీ కార్యదర్శి ఎన్ ప్రతాప్ కుమార్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జగన్‌పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు సోషల్ మీడియా లో టీడీపీ, జనసేన కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీద వారి కుటుంబ సభ్యుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని వికృత చేష్టలపై చర్యలు తీసుకోవాలని తాళ్లూరు పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందించారు. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టివి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్ రెడ్డి, గోళ్ళపాటి మోషే, మాజీ జెడ్పిటిసి ఎల్.జి వెంకటేశ్వర్ రెడ్డి, కోట కృష్ణారెడ్డి, సర్పంచి లు సుబ్బారావు ,వలి, బ్రహ్మ రెడ్డి , సొసైటీ చైర్మన్ జయరామిరెడ్డి ,కోఆప్షన్ నెంబర్ కరిముల్లా, మాజీ సొసైటీ అధ్యక్షుడు పులి ప్రసాదరెడ్డి, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టెలివిజన్ డే

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్‌లో ఒంగోలు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ మెకానిక్ అసోసియేషన్, ఒంగోలు ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అసోసియేషన్ జెండాను సంస్థ గౌరవ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు ఆవిష్కరించారు. టీవీ రూపకర్త జాన్ లోగి బెయిర్డ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ 1927 సెప్టెంబర్ 7న జాన్ లోగి బైర్డ్ టీవీ కనిపెట్టి ప్రపంచానికి ఎంతో మేలు చేశారని అన్నారు. బ్లాక్ అండ్ వైట్‌లో కనిపెట్టిన టీవీ కాలానుగుణంగాకలర్లో ఆధుని కత సంతరించుకుంటుందని అన్నారు.టీవీ మెకా నిజంపై ఆధారపడ్డ ఎంతోమంది ఇప్పుడు ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. కొత్త కొత్త మోడల్స్ వస్తున్నా కానీ వాటి స్పేర్ పార్ట్స్ దొరకడం లేదని,దీనివల్ల టీవీ రంగాన్నే నమ్ము కున్నమెకానిక్కు లు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం టీవీ మెకానికుల ఆర్థిక స్థితిగతులను ఆలోచించి వారికి సహకారం అందించాలని పేర్కొన్నారు. కొత్తగా వస్తున్న టెక్నాలజీకి టీవీ మెకానికులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం బ్యాంకుల ద్వారా అందించినట్లయితే వారి ఉపాధి కోల్పోయారని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ మెకానిక్ శివకుమార్‌ను శాలువా పూలమాలతో సత్క రించారు. సీఐటీయూ నాయకులు గంటెన పల్లె శ్రీనివాసరావు, అసోసియేషన్ అధ్యక్షులు నం సింహరాజు, ఒంగోలు ఎలక్ట్రానిక్ డెవలప్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి కె. చిరంజీవి,హుస్సేన్ భాష,సురేష్ కుమార్,బుజ్జి, వెంకటేశ్వర్లు, జయరాజ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరులోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యా ర్థులకు సైబర్ క్రైమ్ మహిళా మరియు విద్యార్థులపై జరుగు తున్న నేరాలు రోడ్డు ప్రమా దాలు మరియు మాదిగ ద్రవ్యా లు వాడకంపై టంగుటూరు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్త పాటించాలని అలాగే ఫేస్బుక్ ట్విట్టర్ వాట్సాప్ ఖాతాలకు వచ్చే అనుమానిత లింకులు మెసేజ్ పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. మహిళలపై విద్యార్థులపై జరిగే నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తుల వల్ల బాధపడుతున్న బాధితులు ధైర్యంగా జరిగిన విషయం గురించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి లైసెన్స్ కలిగి ట్రాఫిక్ నియమాలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాలు కలిగి ఉండ టం అలాగే రవాణా చేయడం చట్టపరమైన నేరమని మాద కద్రవ్యాలు సేవించేవారి వివరా లు తెలిసిన యెడల పోలీస్ స్టేషన్ నందు తెలపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు గురుకుల పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, గంజాయిపై అవగాహన

విశాలాంధ్ర-కంభం : జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం కంభం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. బి నరసింహారావు అధ్యక్షతన సైబర్ నేరాల పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. కే మల్లికార్జున్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులకు. సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ దుర్వినియోగం మద్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-కొండపి : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధి రోహించాలని మండల ఎంపీడీవో బి రామాంజనే యులు అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో బంగారు బాల్యం పై నిర్వహించిన పోటీల్లో మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు బహు మతులు రాగా ఎంఆఊ కార్యాలయంలో గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పాల్గొని బహుమతులు సాధించిన కొండపి హైస్కూల్ చెందిన జె సిరివల్లి గురుకుల పాఠశాల చెందిన డి శిరీషలను అభినందించారు. ఎంఈఓ రేఖ రెండో ఎంఈఓ బి రామారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు:ఎమ్మెల్యే 'ఏలూరి'

విశాలాంధ్ర - యద్దనపూడి : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని విజనరి లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.యద్దనపూడి మండల పూనూరు,యనమదల వింజనంపాడు, చింతపల్లిపాడు,గన్నవరం,శ్యామలవారిపాలెం గ్రామల టీడీపీ నాయకులు మండల టీడీపీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్యచౌదరి ఆధ్వర్యంలో తాడేపల్లి సచివాలయం వద్ద ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని,అవార్డు తన బాధ్యతను పెంచిందని సంక్షేమం,అభివృద్ధికి రెండు కళ్ళని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రంగయ్య చౌదరి,దొడ్డ అప్పారావు,కర్రపూడి నారాయణస్వామి,ఈరపనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు,వరదా,సాదినేని సుధీర్,సాదినేని రంగారావు,శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడుల్లో మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనిస్పెక్టర్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సబ్ ఇనిస్పెక్టర్ బి.శ్రీహరి సిబ్బందితో కలిసి చీరాల మండలం వాడరేవు గ్రామంలోని వివిధ ప్రదేశాలలో దాడులు నిర్వహించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నా రు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎక్సైజ్ చట్ట ప్రకారం మద్యం బాటిళ్లు కలిగి ఉండడం,రవాణా చేయటం, అమ్మడం నేరమన్నారు.అనంతరం వివిధ ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తులను బైండోవర్ చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న ఆర్యోక్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ కంటిపై ప్రత్యేక శ్రద్ధ చూసుకోవాలి ఎల్వి ప్రసాద్ హాస్పటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆనంద్‌కుమార్ అన్నారు.గురువారం ఆరుంబాక పంచాయతీ ఏమినేనివారి పాలెం కళ్యాణ మండపంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.గ్రామానికి చెందిన దాసరి వెంకటరమణ మాస్టర్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా 88 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది సరళ వెంకటేశ్వరి, సాంబయ్య కృష్ణారావు,పూలరమణ దుర్గాప్రసాద్,దాసరి సుబ్బారావు,చైతన్య పాల్గొన్నారు.

జయకుమార్‌ని ఎస్పీ అభినందన

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు బాల్యం కార్యక్రమంలో పూర్తిస్థాయిలో తన వంతు సహకారం అందించిన సింగరాయకొండ మండలం సుందర్ నగర్ కు చెందిన సాంత్వన సేవా సమితి డైరెక్టర్ జయ కుమార్‌ను గురువారం ప్రకాశం జిల్లా యస్పి దామోదరం అభినందనలతో వెల్లువెత్తా రు. ప్రకాశం జిల్లాలో నవంబర్ 14 నుండి 20 వరకు జరిగిన బంగారు- బాల్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సాంత్వనా సేవా సమితి తరపున బాలలకు అవగాహన కల్పించడంలో జయ కుమార్ చేసిన సేవలు అనివార్యమని ఆయన కొనియాడారు. ఈ నేపథ్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా లాంటివి మీ దృష్టికి వచ్చిన మీరు చూసిన, వెంటనే సమాచారం అందించాలని,అలాంటి నేరపూరిత చర్యలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన తెలిపారు.

వలంటీర్లను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రశ్నోత్తరాల సమయంలో వలంటీర్లను విధులలోకి తీసుకుంటామని చెప్పి లేని పోనీ ఆశలు చూపి మభ్యపెట్టి వాలంటీర్లను విధులలోకి తీసుకోకుండా మోసం చేశారని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. పట్టణంలోని రథంబజార్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ బుధవారం జరిగిన అసెంబ్లీ,శాసన మండలి సమావేశాల్లో శాసన మండలిలో అధికార పార్టీ నాయకులు మాట్లాడుతున్న తీరు వింతగా ఉందని నియమ నిబంధనలను పాటించడం లేదన్నారు. వలంటీర్లను కొనసాగించాలని ప్రస్తావన తీసుకురాగా మనుగడలో లేని వలంటీర్ల వ్యవస్థని ఎలా కొనసాగిస్తామని చెప్పిన తీరు బాధ వేస్తుందన్నారు. వలంటీర్లను విధులలోకి తీసుకుంటామని చెప్పి లేని పోనీ ఆశలు చూపి మభ్యపెట్టి వలంటీర్లను విధులలోకి తీసుకోకుండా మోసం చేశారనన్నారు. వలంటీర్ వ్యవస్థ మనుగడలో లేకుండానే విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో వాళ్లతో సహాయ సహకారాలు అందించడానికి ఎలా నియమించారని కోన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తొలిసారిగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సూర్యలంక పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వానికి తెలపడం జిల్లాకి టూరిజం అభివృద్ధి చాలా ముఖ్యమని దానిని మేము కూడా స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.85 కోట్ల గ్యాస్ కనెక్షన్‌కు మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలంటే రూ.4200 కోట్లు కావాలని ఒక్క సిలిండర్‌కు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపు ఇవ్వలేదన్నారు.ప్రభుత్వం ఒంటెద్దు పోకడలకు పోకుండా కఠినమైన నిర్ణయాలకు స్వస్తి పలికి ప్రజలకి మెరుగైన పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు,మండల పార్టీ అధ్యక్షులు కోకిల రాఘవరెడ్డి,ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, వైఎస్ఆర్‌పీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య,జోగి రాజా,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి,చింతల రాజశేఖర్,కటికల యెహోషువ,కొక్కిలిగడ్డ చెంచయ్య పాల్గొన్నారు.

సూర్యలంకలో సీ విజిల్ -2024 ఆపరేషన్

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మెరైన్ పోలీస్ సూర్యలంక పోలీస్ స్టేషన్-2 ఇండియన్ నేవీ వారి ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సీ విజిల్ - 2024 ఆపరేషన్ రెండు రోజులపాటు జరిగింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇండియన్ నేవీ,కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీస్,ఇతర విభాగాల వారు రెడ్ ఫోర్స్‌గా ఏర్పడి ఆపరేషన్ నిర్వహించారు. ప్రాదేశిక జలాల సంరక్షణ,పటిష్టత,తీర ప్రాంత భద్రత,రక్షణ, అభివృద్ధి అదేవిధంగా చొరబాటుదారులు, వలందారులు,తీవ్రవాదులు,ఉగ్రవాదులు మొదలగు అసాంఘిక శక్తులను భూభాగంలో ప్రవేశించకుండా నిరోధించడం అని తెలిపారు. రెడ్ ఫోర్స్ సిబ్బంది గురువారం కేంద్రీయ విద్యాలయం, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సూర్యలంక,హరిత రిసార్ట్స్‌పై డమ్మీ ఆపరేషన్స్ చేయుటకు ప్రయత్నించగా మెరైన్ పోలీస్ సిబ్బంది చర్యలను నియంత్రించి ఆ రెడ్ ఫోర్స్ సిబ్బందిని ఆధీనంలోకి తీసుకొని ఈ సీ విజిల్ - 2024 ఆపరేషన్‌ను విజయవంతం చేసినట్లు తెలిపారు. సీ విజిల్ - 2024 ఆపరేషన్‌కు బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించారు.సీ విజిల్ - 2024 ఆపరేషన్ కార్యకలాపాలు సూర్యలంక మెరైన్ సి.ఐ లక్ష్మారెడ్డి,బాపట్ల రూరల్ సి.ఐ గంగాధర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పాకల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సింగరాయకొండ మండలం పాకల గ్రామ పాఠశాల నుండి విద్యార్థిని ,విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వివిస్ ప్రసాద్ గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. జిల్లా స్థాయి జూడో ఎంపిక కార్యక్రమంలో అండర్ -19 విభాగంలో వివిధ వెయిట్ కేటగిరిలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య తెలిపారు.వీరు ఈనెల 23నుంచి 24 వ తేదీ వరకు తిరుపతి జిల్లా రేణిగుంటలో జరిగే జూడో పోటీలలో పాల్గొనున్నారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులను గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందినలు తెలిపారు.

సైబర్ నేరాలపైన విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు : విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఎస్సై మల్లికార్జునరావు అన్నారు. కస్తూర్బా పాఠశాలలో గురువారం ఎస్సై మల్లికార్జునరావు విద్యార్థులకు సైబర్ నేరాలపై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తు సాధించాలని కోరారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ సుజిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల మూడు నాలుగు ఐదు తేదీల్లో నెల్లూరు జిల్లాలో జరిగిన అండర్-17 వ రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రకాశం జిల్లా బాలురు బాలికల జట్లుకు తరపున ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులు టి శృతి ,కె చరణ్ కుమార్ ప్రతిభచాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక అవటం పట్ల ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు గురువారం స్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుండి27 వరకు హర్యానా రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని పిఈటి తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు. స్కూల్ కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య పీడి వనజ ఎంపికైన క్రీడాకారులని అభినందించారు.

నాగేశ్వరరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కొండపి : మండల విద్యాశాఖ వనరుల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా సబార్డినేట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన నాగేశ్వరరావు సేవ మండల విద్యాశాఖ అధికారిని కే సురేఖ అన్నారు. ఎంఈఓ కార్యాలయంలో విధులు నిర్వహించి పదవి విరమణ చెందిన నాగేశ్వరరావును ఎంఈఓ కార్యాలయంలో గురువారం మన విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు దంపతులకు దుశ్శాలువతో సిబ్బంది ఘనంగా సత్కరించారు.